01ATP05F_01ATP05F.qxd 05-04-2025 PM 11:19 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 06 ఏప్రిల్ 2025 పేజీలు : 04

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

నియోజవర్గంలో బీటీ రోడ్ల పునః నిర్మాణానికి నాబార్డ్ నిధులు రూ. 8.55 కోట్లు మంజూరు

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో రోడ్ల పునః నిర్మాణానికి నాబార్డ్ ద్వారా 8.55 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. శనివారం అయిన వివరాలువెల్లడించారు. విడపనకల్లు మండలం లో అనంతపురంబళ్లారి జాతీయ రహదారి నుండి కొట్టాలపల్లి వరకు బీటీ రోడ్డునిర్మాణానికి 50లక్షలరూపాయలు, బెలుగుప్ప మండలంలో అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డు నుండి ఆవులన్నకు బీటీ రోడ్డు నిర్మాణానికి 55 లక్షల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ఉరవకొండ మండలంలో బళ్ళారి ఉరవకొండ రోడ్డు నుండి రాయంపల్లికు బీటీ రోడ్డు నిర్మాణానికి 3.2 కోట్ల రూపాయలు, విడపనకల్లు మండలంలో విడపనకల్లు నుండి వి.కొత్తకోట గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి 1.3 కోట్ల రూపాయలు, అనంతపురంబళ్లారి రోడ్డు నుండి చీకలగురికి కు బీటీ రోడ్డు నిర్మాణానికి 1.5 కోట్ల రూపాయలు, బెలుగుప్ప మండలంలో కాలువపల్లి నుండి జల్లిపల్లి రోడ్డు క్రాస్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 1.5 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

రాయలసీమను రతనాలసీమగా మార్చడమే చంద్రబాబు లక్ష్యం

- రైతు అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం
- హంద్రీ నీవా కాలువ పనుల పరిశీలనలో మంత్రి సవితమ్మ

హంద్రీ నీవా కాలవను మంత్రి సవిత పరిశీలిస్తున్న దృశ్యం , రైతుల పంట పొలాలను మంత్రి సవిత పరిశీలిస్తున్న దృశ్యం

సోమందేపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త....

రాళ్ల సీమ రాయలసీమను రతనాలసీమగా మార్చడమే తమ నేత ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఈ నెల 1 న కాలువ కట్ట తెగిపోయి,ఆ నీరు రైతుల పంట పోలాల్లోకి వెళ్లిన విషయం మంత్రి దృష్టికి రావడంతో, నీటిపారుదలశాఖ అధికారులకు కాలువ మరమ్మత్తు చేయాలని ఆదేశాలిచ్చారు. శనివారం మరమ్మత్తులు పూర్తికావడంతో కాలువను పరిశీలించారు.అధికారులతో మాట్లాడుతు రైతులకు ఏకష్టంరాకుండా చూడాలని, బలహీనంగా ఉన్న కాలువలను ముందే గుర్తించి వాటినీ మరమ్మత్తు చేయాలని ఆదేశాలిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు రాష్రం సుభిక్షంగా ఉండాలని,రైతుల పంట పొలాలు సస్యశ్యామలంగా ఉండాలనే ధృక్పథంతో సియం చంద్రబాబు పనీ చేస్తున్నా రన్నారు. కృష్ణా జలాలు గొల్లపల్లికి తీసుకు రావడం,త్రాగు నీరు,సాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంతానికి గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించి,అటు కియా పరిశ్రమ తీసుకుని వచ్చి,ఇటు కృష్ణా జలాలు అందించిన అపర భగీరథుడు చంద్రబాబు అన్నారు. సోమందేపల్లి మండల వ్యాప్తంగా 17 చెరువులు నింపామని,కొన్ని చెరువులు 75 నిండాయని,మరో రెండు చెరువులకు నీరు ఇవ్వాల్సి ఉందన్నారు. అదే విధంగా గత వైసిపి పాలనలో హంద్రీనీవా కాలువ మరమ్మత్తులు చేయక,వాటిపరిరక్షణ లేకపోవడంతో చాలా చోట్ల గండ్లు పడ్డాయని, ఈ పనులను పూర్తి చేయాలని సియం చంద్రబాబు దృష్టికీ తీసుకెళ్ళగా వెంటనే 1 కోటి 25 లక్షలు విడుదల చేశారన్నారు.ఆ మొత్తంతో తాత్కాలిక పనులు చేపట్టి,హంద్రీనీవా కాలువ ద్వారా నీరు విడుదల చేసామన్నారు.ప్రతి చెరువుకు నీరు అందించి,రాయలసీమను రతనాల సీమగ మార్చడమే చంద్రబాబు లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి వెంకటరాముడు, కన్వీనర్ సిద్దలింగప్ప,మాజీ ఎంపిపి వెంకటేషులు,చాకార్లపల్లి శ్రీరాములు, నడింపల్లి మాజి సర్పంచు రామాంజి,మాగెచెరువు సర్పంచు నరసింహ,పిఎన్ రామాంజి,పెనుకోండ నియోజకవర్గ తేదేపా కార్యదర్శి శివశంకర యాదవ్,శ్రీధర్, అన్సర్బాషా,జనసేన గంగాధర్,మహేంద్ర, మద్దిలేటి, నరేంద్ర,పెద్దకోడిపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

గనిలో ప్రమాదం..తృటిలో తప్పిన ప్రాణాపాయం..!

- భూగర్భ గనిలో పేలుడు..నలుగురికి తీవ్రగాయాలు - పెద్దవడుగూరు మండలం కొండుపల్లిలో ఘటన

ప్రమాదం చోటుచేసుకున్న విజయరంగ భూగర్భగని, తీవ్రంగా గాయపడిన తూట్రాళ్లపల్లికి చెందిన నాగయ్య, అపస్మారక స్థితిలో పడిపోయిన కొండుపల్లి తిరుపాలు

తాడిపత్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:

పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు రెవెన్యూ పరిధిలోని కొండుపల్లి సమీపంలో ఉన్న విజయరంగ మైనింగ్ కంపెనీకి చెందిన భూగర్భ గనిలో శనివారం పెను ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో అక్కడ పనులు చేస్తున్న నలుగురుకార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గతంలో వాడివదిలేసిన చిన్న చిన్న గోతుల్లో పేలుడు పదార్థాలు నింపాలనే ప్రయత్నం చేస్తుండగా ఈ పేలుడు సంభవించినట్లు స్థానికులు తెలిపారు.హఠాత్తుగా చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో పేలుడుకు చిన్న చిన్న రవ్వలు కార్మికుల కళ్లలోపడటంతో పాటు రాళ్లు ఎగిసిపడి వచ్చి కార్మికులను తీవ్రంగా గాయపరిచాయి.

తీవ్రగాయాలపాలై అపస్మారక స్థితిలోకి వెళ్లిన కార్మికుల్లో తూట్రాళ్లపల్లికి చెందిన నాగయ్య, హరికృష్ణ, రామరాజుపల్లికి చెందిన మంగళ కొండప్ప, కొండుపల్లికి చెందిన తిరుపాలు ఉన్నారు. సంఘటన జరిగిన వెంటనే గమనించిన స్థానికులు వారిని యాడికిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గని యజమానులు రంగయ్య, విజయ్‌లు అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి ప్రాణాపాయంతప్పిందని, కొన్ని వైద్య పరీక్షల అనంతరం కార్మికుల కంటి పరిస్థితిని వివరిస్తామని వైద్యులు తెలిపినట్లు కార్మికుల కుటుంబ సభ్యులు తెలిపారు.సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించి గని యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చేయి విరిగి రక్తగాయాలపాలైన రామరాజుపల్లి కొండప్ప
మూగగాయాలతో మూలుగుతున్న తూట్రాళ్లపల్లి హరికృష్ణ

డా.బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిని కొనసాగించాలి

- ఆయన సేవలను మనందరం గుర్తుంచుకోవాలి
- సమాజంలో సమానత్వం కోసం పోరాటం జరిపిన గొప్ప వ్యక్తి డా.బాబు జగ్జీవన్ రామ్
- జయంతి వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త బ్యూరో

డా.బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో ముందడుగు వేయలని, ఆయన సేవలను మనందరం గుర్తుంచుకోవాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు డా.బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో చర్చి ఎదురుగా ఉన్న డా.బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. డా.బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లాలో పెద్ద ఎత్తున ప్రభుత్వ యంత్రాంగంతోపాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. జాతీయ నాయకులైన బాబుజగ్జీవన్‌రామ్ స్ఫూర్తిని గుర్తు చేసుకోవడానికి, భావితరాలకి వారి ఆలోచనలను పంచడానికి కృషి చేయాలన్నారు. డా.బాబు జగ్జీవన్‌రామ్ జీవితాన్ని తరించి చూస్తే స్వాతంత్ర్య పోరాటంలో కలకత్తాలో జరిగిన కార్మికుల ర్యాలీలో మొట్టమొదటిసారి యువ నాయకుడిగా రాజకీయాలలో తెరమీద ఒక వెలుగు వెలిగిన వ్యక్తి అన్నారు. ఆ తర్వాత క్విట్ ఇండియా ఉద్యమంలో సైమన్ గో బ్యాక్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని జాతీయ నాయకుల దృష్టిని ఆకర్షించిన వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని తెలిపారు. రాజకీయాలలో స్వాతంత్రం అనంతరం తొలి క్యాబినెట్ నుంచి రాజకీయాలలో ఉన్నంతకాలం మంత్రిగా పనిచేసిన వ్యక్తి అన్నారు. రాజకీయాలలోకి రాకముందే అస్పృశ్యతను నివారించడానికి ఒక ఫోరంను ఏర్పాటు చేసి తద్వారా సమానత్వం కోసం, దేవాలయాలలోనూ, తాగునీటి బావుల దగ్గర సమానత్వం కోసం పోరాటం జరిపినటి వంటి గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. వారందరి పోరాటాల ఫలితంగానే సమాజం ఈ రకమైనటువంటి మార్పులను పొందగలిగిందని, అలాంటి మహనీయుల సేవలను గుర్తు చేసుకోవాల్సిన తరణమిదన్నారు. ఆయన రాజకీయాలలో ఎమర్జెన్సీ పెట్టిన తర్వాత డెమోక్రసీ కోసం తన గళాన్ని వినిపించిన వ్యక్తి అని, గట్టిగా డెమోక్రసీ విధానాన్ని వ్యతిరేకించారని, నమ్మినటువంటి సిద్ధాంతాల కోసం చివరి వరకు కట్టుబడినటువంటి వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని, ఆయన సేవలను మనమందరం గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ..డా.బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో, ఆదర్శంతో వివిధ ప్రభుత్వ పథకాల అమలులో అనంతపురం జిల్లా ముందంజలో ఉందని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ నుంచి అన్ని పథకాలు యాక్టివేట్ అయ్యాయని, వివిధ సంక్షేమ పథకాల కింద రుణాలు కూడా మంజూరు అయ్యాయని, రాబోయే మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా రుణాలను గ్రౌండింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల్లో ఎస్సీ, ఎస్టీలు, బలహీన వర్గాలకు మేలు చేసే దాంట్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్‌ను కలిసిన నూతన మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు

- వెంకటాపురం వచ్చిన రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బి.సుధాకర్ నాయుడు
- అనంతపురంలో సునీత, శ్రీరామ్ ని కలిసిన ధర్మవరం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అరుణశ్రీ
- రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచన

ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లకు పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలియజేస్తున్న మార్కెట్‌యార్డు చైర్మన్లు , ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లతో మార్కెట్‌యార్డు చైర్మన్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు

రామగిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ధర్మవరం, రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల ఛైర్మన్‌లు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు. ప్రభుత్వం తాజాగా వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్లను నియమించింది. ఇందులో కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన బోయపాటి సుధాకర్‌నాయుడు, రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా, ధర్మవరం మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా అరుణశ్రీ నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో సుధాకర్ చౌదరి రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ముందుగా పరిటాల ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటు ధర్మవరం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అరుణశ్రీ, వైస్ ఛైర్మన్ ములుగూరు అయ్యప్ప అనంతపురంలోని పరిటాల నివాసానికి వచ్చి ఎమ్మెల్యే సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి శ్రీరామ్‌తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు.

సుధాకర్‌చౌదరి కూడా అనంతపురం వచ్చి శ్రీరామ్ ను కలిశారు. తమకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఇద్దరు ఛైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. వారికి అన్ని విధాలుగా సేవలందించాలని ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ సూచించారు. పార్టీలో మొదటి నుంచి కష్టపడుతున్నా తమని గుర్తించి ఛైర్మన్ పదవి ఇచ్చారని వారు అన్నారు. పరిటాల కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటా నని సుధాకర్ చౌదరి అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం పని చేస్తామని ఇద్దరు ఛైర్మన్లు తెలిపారు.

వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేద్దాం

- 8న రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించనున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- హత్యకు గురైన పాపిరెడ్లిపల్లి కురుబ మజ్జిగ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న వైఎస్ జగన్
- రాజన్న భక్తులు, జగనన్న సైనికులు తరలిరావాలంటూ పిలుపు
- ఏర్పాట్లపై మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సమావేశం

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి సతీష్‌రెడ్డి, పక్కన మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు, మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో ఇటీవల హత్యకు గురైన వైఎస్సార్‌సిపి మద్దతుదారుడు కురుబ మజ్జిగ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈనెల 8న వస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఏర్పాట్లపై శనివారం మాజి ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సతీష్‌రెడ్డి, మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఎంఎల్‌సిలు మంగమ్మ, శివరామిరెడ్డి, మాజి మంత్రి శంకరనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, మాజి ఎంపి రంగయ్య, మాజి ఎంఎల్ఎ విశ్వేశ్వరరెడ్డి, ఆలూరి సాంబ శివారెడ్డి, కదిరి మక్బూల్ బాషా, మడకశిర ఈరలక్కప్ప, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, నదీంఅహమ్మద్, మహలక్ష్మి శ్రీనివాసులు, రంగంపేట గోపాల్‌రెడ్డితో పాటు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫ్యాక్షన్ అనవాల్లే ఉండకూడదని గడిచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులకు పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చాంన్నారు. శాంతిభద్రతలను కాపాడే అంశంలో తనామనా అనేది లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారన్నారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. ఫ్యాక్షన్ ప్రభావంతో ఏ ఒక్క కుటుంబమూ బలికాకూడదనే ఉద్దేశంతో నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, బెదిరింపులు, దాడులు నిత్యకృత్యమయ్యాయన్నారు. కేవలం తమ ఉనికిని కాపాడుకుందుకే రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి కురుబ లింగమయ్యను హతమార్చడం వారి క్రూర ఆలోచన విధానానికి అద్దం పడుతోందన్నారు. ఎన్నికలకు ముందు అలివిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పది నెలలవుతున్నా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదన్నారు. సంపద సృష్టించి పథకాలు అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఈరోజు ఉదయం లేచినప్పటి నుంచి నిత్యం జగన్నామస్మరణ చేయడం తప్ప సంక్షేమం గురించి పట్టించుకోలేదన్నారు.

జైలు, బెయిలూ నాకు కొత్తకాదు : మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు ప్రజాగొంతుకగా ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారు. ఆపరిస్థితి ఉంటే మీ అందరికంటే నేనే ముందు ఉంటానని మాజీఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని మనల్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారన్నారు. పోలీసుల కేసులకు ఎవరూ భయపడొద్దని, ముందుగా మనలో ఉన్న భయాన్ని చంపండి. నాకు జైలు, బెయిలు కొత్తకాదు. రెండున్నరేళ్లు జైలు జీవితం గడిపా మహా అంటే కేసులు నమోదు చేస్తారు లేదంటే రిమాండ్‌కు పంపుతారు అంతకంటే ఏమి చేస్తారు. కార్యకర్తలెవరూ భయపడొద్దని భరోసా కల్పించారు.

జిల్లాలో ఎంఎల్ఎలు తప్పుల మీద తప్పులు చేసుకుంటూ పోతున్నారన్నారు. కేవలం వారికున్న మీడియా బలంతో నిజాలను నొక్కిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పచ్చమీడియా ప్రచారం ప్రజలు నమ్ముతారనే భ్రమలో వారు ఉన్నారన్నారు. అన్నం పెట్టే అన్నపూర్ణను కాదని ఈరోజు భకాసురుడికి రాష్ట్రాన్ని అప్పజెప్పినట్లుగా ప్రజలు అర్థం చేసుకున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పది నెలల్లో వందలాది ఇళ్లు కూల్చివేశారు. అనేకచోట్ల భూములు కబ్జా చేశారు. కమీషన్లు దండుకుని హంద్రినివా కాలువకు లైనింగ్ పనులు చేపడుతున్నారు. ఫలితంగా దాదాపు 2 లక్షల ఎకరాల భూములను బీళ్లుగా మార్చబోతున్నారు. రామగిరి ఎంపిపి ఎన్నికల్లో వారికి అభ్యర్థే లేకపోయినా ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా వ్యవహరించారు. మాకు ఎన్నికలు వద్దని ఓవైపు మొసలికన్నీరు కార్చుతూనే మరోవైపు వారి గూండాలతో మా కురుబ నాగిరెడ్డిపై దాడులు చేయించి ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టారు. ఆ మరుసటి రోజు హైకోర్టు సంరక్షణలో ఉన్న మా ఎంపిటిసిలను మండల మెజిస్ట్రేట్ సమక్షంలో నుంచి దౌర్జన్యంగా కిడ్నాప్ చేయాలనే దుస్సాహసానికి ఒడిగట్టింది పరిటాల కుటుంబం. ప్రజాస్వామ్యాన్ని చెరబెట్టే ప్రయత్నం చేసిన సందర్భంలో తప్పనిసరి పరిస్థితుల్లో తిరగబడాల్సి వచ్చింది. హైకోర్టు ఆదేశాలను గౌరవించిన పోలీసులపైన, హైకోర్టు ఆదేశాలంటే లెక్కచేయని టిడిపి గూండాలపై తిరగబడ్డాం. దీన్ని మీడియా వక్రీకరించింది. మా అందరిపై కేసులు నమోదు చేశారు. మీ ఇంట్లోకి దొంగలు పడితే మీరు అడ్డుకోరా?. మీరు తిగరబడగా? తిట్టరా?. దొంగతనం చేసుకుని వెళ్లిపోమంటారా?. అలాగే మా పార్టి ఎంపిటిసిలను దొంగతనంగా ఎత్తుకెళ్లే ప్రయత్నం చేస్తే మా పార్టి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో మేమంతా వెళ్లి అడ్డుకున్నాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రయత్నం చేశాం. హైకోర్టు ఆదేశాలు అమలయ్యేలా మేము ప్రయత్నం చేస్తే...మమ్మల్ని దౌర్జన్యకారులుగా చిత్రీకరిస్తున్నారు. కురుబ లింగమయయ ఏమి నేరం చేశాడు...ఏమి పాపం చేశాడు...వైఎస్సార్ పార్టికి మద్దతుగా ఉన్నారు. వారు ఎన్ని బెదిరింపులకు పాల్పడినగా బెదరకుండా ధైర్యంగా మాపార్టి పక్షాన నిలబడడమే ఆయన చేసిన నేరమా ? 27న ఆ గ్రామంలో మా పార్టి నాయకులపై దాడులు జరిగాయి. 28న కూడా దాడులు జరిగాయి. పోలీసులు వెళ్లి దాడులు చేసిన వారి ఇళ్లల్లో కాపీలు తాగి వచ్చారు. ఫలితంగా 30న లింగమయ్య హత్య జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింగమయ్య హత్య కేసులో పాల్గొన్న ముద్దాయిలందరినీ అరెస్ట్ చేయాలి. ఒక లింగమయ్యతోనే ఆగిపోవాలి. ఇదే చివరి రాజకీయ హత్య కావాలి. ఈ ఘటనను అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే నేర వ్యవస్థ రాప్తాడు నియోజకవర్గంలో ఉంది. ఈ సంప్రదాయాన్ని ఇక్కడే అణిచి వేయాలి. రాజన్న భక్తులు, జగనన్న సైనికులు 8న పాపిరెడ్డిపల్లికి తరలిరావాలి. అలాగే చంద్రబాబు చేతిలో మోసపోయిన మహిళలు, నిరుద్యోగులు, రైతులు, యువకులు పెద్ద ఎత్తున వచ్చి జగనన్నకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు.

తెదేపా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి...

రాయదుర్గం, ఏప్రిల్ 05 ప్రభాతవార్త:

బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు.

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పొరాళ్ల పురుషోత్తం, ఎం. ఆనంద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సంఘసంస్కర్త, రాకీయవేత్త, బీహార్ రాష్ట్రంలో వెనుకబడిన దళిత వర్గాల్లో పుట్టి ఉన్నత చదువులు చదివి భారతదేశ స్వతంత్రం పోరాటంలో పాల్గొన్నారన్నారు. సామాజిక న్యాయం, వ్యవసాయం పురోగతికి పనిచేశారని, ఆయన 40ఏళ్లుగా భారత పార్లమెంట్‌లో వివిధ మంత్రి పధవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని గుర్తుతెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిటిపి చిన్న కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సిమెంట్ శీన, కావలి రవి, పైతోట సిద్దప్ప, నాయకుల తిప్పేస్వామి, పైతోట ఆంజినేయులు, పైతోట రామాంజినేయులు, ఎస్సీ ఆటో మల్లేష్, నాగరాజు నాయక్, వై.వెంకటేష్, దేవరెడ్డిపల్లి రమేష్, కిట్టు కృష్ణ, తెలుగు యువత ప్రవీణ్, ఉప్పు శ్రీనివాసులు, లోకేష్, సిద్దు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టంతో చదివితే విజయం మీ సొంతమవుతుంది..!

-విద్యార్థులకు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పిలుపు

-అభయ, నిస్వార్థ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో సూపర్-60 శిక్షణ ప్రారంభం

-ఒక్కొక్క విద్యార్థికు రూ.2వేలు విలువచేసే స్టడీ మెటీరియల్ పంపిణీ

సీసీఎల్ క్యాంపస్‌లో శిక్షణకు హాజరైన విద్యార్థులతో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అభయ, నిస్వార్థ ఫౌండేషన్ల ప్రతినిధులు

ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఇష్టంతో చదివితే విజయం మీ సొంతమవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని అభయ సీసీఎల్ క్యాంపస్‌లో శనివారం అభయ, నిస్వార్థ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో సూపర్-60 ఉచిత శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ శివ్‌నారాయణ్‌శర్మ మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఐఆర్ఎస్, ఐపీఎస్‌తోపాటుగా ఐఏఎస్ సాధించానన్నారు. ఈ

పర్యావరణ మిత్ర అవార్డును అందజేస్తున్న జేసీ శివనారాయణ్‌శర్మ

సందర్భంగా అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోని 120 మంది విద్యార్థులు ఒక్కొక్కరికి 2వేల రూపాయలు విలువచేసే స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అభయ, నిస్వార్థ ఫౌండేషన్ల వ్యవస్థాపకులు స్వామి బాలచంద్ర, తాటికొండ వెంకట్ మాట్లాడుతూ ఎంపిక చేసిన 60 మంది బాలురు, 60 మంది బాలికలకు ఏపీఆర్‌జేసీ, పాలిసెట్, ఆర్డీటీ సెట్‌లో 30 రోజులపాటు ఉచితంగా అనుభవజ్ఞులైన 250 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులచే రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణతోపాటు శారీరక మానసిక ఆరోగ్యం కోసం యోగ, ప్రాణాయామం, ధ్యానంతోపాటు వ్యక్తిత్వ వికాసం కోసం శిక్షణ ఇస్తామన్నారు.

నలుగురు విద్యార్థులకు పర్యావరణ మిత్ర అవార్డుల ప్రధానం : నిస్వార్థ ఫౌండేషన్ ఇచ్చిన పిలుపు మేరకు గత మూడు సంవత్సరాలుగా మోక్కలు నాటి వాటిని పెంచి పెద్ద చేసి సమాజానికి అంకితమిచ్చిన విద్యార్థులు లక్ష్మినారాయణ, సాత్విక్, ఉమామహేశ్వరి, రూపేష్‌సాయిలకు జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ చేతుల మీదుగా పర్యావరణ మిత్ర అవార్డులను ప్రధానం చేసి ఒక్కొక్కరికి 1,000 రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని నిస్వార్థ ఫౌండేషన్ అందించింది. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ప్రతినిధులు నాగమల్లి ఓబులేష్, చంద్రశేఖర్, చంద్రమోహన్, ప్రతాప్, రామమోహన్, చిరంజీవి, శ్రీవాణి, రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమికి ముస్తాబయిన రంగనాథ స్వామిదేవాలయం

బ్రహ్మ సముద్రం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రంగనాథ స్వామి దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని వే పులపర్తి గ్రామము నందు శ్రీరామ నవమి పురస్కరించుకొని రంగనాథ స్వామి ఆలయం ముస్తాబయింది. ఎండోమెంట్. పంచాయతీ కార్యదర్శి. సర్పంచ్,గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఆలయాన్ని రంగు రంగు దీపాలతో అలంకరించారు. ఉదయాన్నే స్వామివారి ఉచ్చాయం అనంతరంస్వామివారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించెదరు. స్వామివారి కల్యాణం తిలకించడానికి సుదూర ప్రాంతాల నుండి భక్తాదులు వచ్చి తిలకిస్తారు. అనంతరం దశమిరోజున ఘనంగా రథోత్సవం నిర్వ హిస్తారని ఆలయ కమిటీ అధికారులు తెలియ చేశారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా మండల వాసి

శెట్టూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

కుబేర్ యాదవ్ ఫైల్ ఫోటో

శెట్టూరు మండలం మంగంపల్లి గ్రామానికి చెందిన అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ ను కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నియమించారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా నియమించినందుకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని తనకు అప్పజెప్పినందుకు కష్టపడి పదవికి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

మహర్షి వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులుగా మురళీకృష్ణ.

మురళికృష్ణ ఫైల్‌ఫోటో

రాయదుర్గం, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: మహర్షి వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన బోపాటి మురళీ కృష్ణ ఎంపికైయారు. ఈ సందర్భంగా ఆసంఘం రాష్ట్రఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.ప్రభాకర్, జక్కుల శ్రీనివాసరావు శనివారం ఉదయం నియామ ఉత్తర్వులు అందజేశారు. వాల్మీకి నేతగా, న్యాయవాధిగా తెలుగు యువత రాష్ట్రస్థాయి నేతగా బోయపాటి మురళీ అనేక సేవలు అందించారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి చెందిన పోరాటంలో అగ్రభాగాన నిలిచారు. ఆయన సేవలను గుర్తించి ఈ పధవిని అప్పగించడం పై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. వాల్మీకి బోయల సమస్యలను, వాల్మీకి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని మురళీకృష్ణ తెలిపారు. అనంతరం ఆయన రాష్ట్రస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

డైరెక్టర్ మంజుల వన్నూరు స్వామిని సన్మానించిన మండల నాయకులు

కష్ట కాలంలో పార్టీకి అండగా ఉన్న వారికే పదవులు పట్టం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం గొంబిరెడ్డిపల్లి గ్రామం పార్టీకి యన లేని సేవ చేసిన వారి కష్టాన్ని గుర్తించి మార్కెట్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన గతంలో పదవులు రావాలంటే చాలా కష్టంగా ఉండేది ఇప్పుడు అలా కాదు మన కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమీలినేని సురేంద్ర బాబు సూచనలతో బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు చొరవతో మంజుల వన్నూరుస్వామి మార్కెట్ యాడ్ డైరెక్టర్ గా పదవి రావడం ఆనందం అని బైరసముద్రం నాయకులు క్లస్టర్ వన్ ఇంచార్జ్ అంకె ఓబులేష్ లక్ష్మన్న, సిద్దయ్య చిన్న పాతన్న, ఎర్రి స్వామి హెచ్ నాగరాజు జయప్ప కాసిం సాబ్ విశాఖ ప్రభాకర్ తిప్పేరుద్ర నాయకులు కార్యకర్తలు శాలువా పూలదండ వేసి సత్కరించి అభినందనలు తెలియచేశారు మునుముందు పార్టీకి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరం కలిసికట్టుగా శ్రమించి పార్టీ అభ్యున్నతికి కలిసికట్టుగా పనిచేద్దామని అన్నారు

ఫాస్టర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

కణేకల్లు, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: కణేకల్లు మండలంలోని కణేకల్లు క్రాస్‌లో రాయదుర్గం తాలుకా బేతని బాప్టిస్ట్ ఫాస్టర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాయదుర్గం తాలుకా బేదని బాప్టిస్ట్ ఫాస్టర్స్ అసోషియేషన్ అధ్యక్షులుగా రెవరెండ్ డాక్టర్ ఆనంతకుమార్, ఉపాధ్యక్షులుగా ఎస్.ఆదం, కోశాధికారిగా ఎం.బసవరాజు, కార్యదర్శిగా వి.థామస్, సహాయ కార్యదర్శిగా హెచ్.రవిలు ఎన్నికైయ్యారు. సభ్యులుగా అజర్య, ఎం.ఓబధ్య, హెచ్.ఇసాక్, జేమ్స్‌లు ఎన్నికైయారు. ఈ కమిటితో పాటు వివిధ మండలాలకు ఇన్‌చార్జ్‌లను కూడా నియమించారు. బేతని బాప్టిస్ట్ అసోషియేషన్ కణేకల్లు మండల ఇన్‌చార్జ్‌గా వి.థామస్, రాయదుర్గం ఇన్‌చార్జ్‌గా ఎం.బసవరాజు, బొమ్మనహాళ్ ఇన్‌చార్జ్‌గా ఎస్.ఆదం, ఉరవకొండ, బెలుగుప్ప మండలాల ఇన్‌చార్జ్‌గా ధనరాజును నియమించడం జరిగింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

సత్య సాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారిని

శ్రీ సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తి మండలం యనుముల పల్లి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, ఆసంక్రమిత వ్యాధులపై చేపడుతున్న సర్వేలు, మాతాశిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, అంటువ్యాధుల నివారణ తదితర కార్యక్రమాల అమలును సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న ఓపి సేవలు, ల్యాబ్, కాన్పులు మరియు ఇతర వైద్య సేవల నాణ్యతను పరిశీలించిన ఆమె, ప్రజలందరూ ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ మునీచంద్రిక, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, స్టాఫ్ నర్సులు అరుణ, పద్మావతి, ఫార్మసిస్ట్ నాగవేణి, ఎంఎల్‌హెచ్‌పీలు మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు.

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 05 ప్రభాతవార్త: రాయదుర్గం పట్టణంలోని వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నివాసంలో శనివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని వైయస్ఆర్‌సిపి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు ఏపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు అధ్యక్షతన జయంతిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పలు హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ జగ్జీవన్‌రామ్ చేసిన త్యాగాలు, అనగారిన వర్గాల గురించి మానవ హక్కుల గురించి ఎన్నో పోరాటాలు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రాయంపల్లి రామాంజినేయులు, పొరాళ్ల శివ, పట్టణ కౌన్సిలర్లు గోవిందరాజులు, శారద, బషీర్, సర్పంచులు వీరాపురం మహేష్, ఉడేగోళం ఉలిగప్ప, కెంచానపల్లి బుజ్జి, వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

గుత్తి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో శనివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 117 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీచౌక్ వద్ద ఎంఆర్‌పిఎస్, సిపిఐ, కెవిపిఎస్, చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటి తాహశీల్దార్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించారు. రాష్ట్రపెన్షనర్ల కార్యాలయంలో అదనపుకార్యదర్శి కుల్లాయిబాబు ఆధ్వర్యంలో బాబుజికి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే జెవివి జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బాబూజీకి నివాళులు అర్పించారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆదర్శప్రాయుడు బాబూ జగ్జీవన్ రామ్

హిందూపురం టౌన్ ఏప్రిల్ 05 ప్రభాతవార్త

జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

ఆదర్శప్రాయుడు జగ్జీవన్ రామ్‌మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ పట్టుదల, ఆత్మ విశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శ ప్రాయంగా కొనసాగించారని టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్‌లు అన్నారు శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పట్టణంలోని నంది కూడలి వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు అంజన్నప్ప, మున్సిపల్ చైర్మన్ రమేష్ లు మాట్లాడుతూ మచ్చలేని విద్యావేత్తగా, నిస్వార్థ నాయకుడిగా కరువు కోరలో చిక్కిన భారతావనిలో వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేయించారని అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని నిత్య కృషివలుడు దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం గల నేత తన అద్భుతమైన సంస్కరణలతో భారత దేశ ప్రజలకు విశేష సేవలు అందించాలని కొనియాడారు అనంతరం బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి

హిందూపురం ఏప్రిల్ 05 ప్రభాతవార్త

జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం హిందూపురం పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకుడు వేణు రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పదవ వార్డు వైసిపి నాయకుడు నాగరాజు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మట్టి కుస్తీ పోటీలు

హిందూపురం ఏప్రిల్ 05 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని శ్రీ సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో జరిగే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఆలయ కమిటీ సహకారంతో జిల్లా స్థాయి మట్టి కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్కే కుస్తీ అకాడమీ ఇంటర్నేషనల్ ప్లేయర్ రమేష్ తెలిపారు. మట్టి కుస్తీ పోటీలలో ఉమ్మడి అనంతపురం, సత్య సాయి జిల్లాలోని బాల బాలికలు పాల్గొనాలని కోరారు. శ్రీరామనవమి సందర్భంగా అక్కడికి వచ్చే భక్తులను అలరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

గుంతకల్లు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్వాతంత్రం కోసం పోరాడుతూనే, సామాజిక అసమానతలపై ఆయన ఎనలేని పోరాటాలు చేశారని ఆమె గుర్తు చేశారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిపోగు వీరేష్, కౌన్సిలర్ సుమో బాష, నాయకులు ఖలీల్, ఆర్టీసి బాష, పరశురాం, కొనకొండ్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు టిడిపి నాయకులు బండారు ఆనంద్ ఆధ్వర్యంలో ట్రావెల్స్ బంగ్లా వద్ద వున్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

గోరంట్లలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు

గోరంట్ల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 117 జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి ఉప ప్రధానిగా సేవలందించిన బాబు జగ్జీవన్‌రామ్ మన కులంలో పుట్టడం మన అదృష్టమన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ దేశంలో ఎన్నో సేవలతో పాటు చట్టాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించారని అంతేకాకుండా ఈ దేశంలోని వెనుకబాటుతనానికి కారణమైనటువంటి ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి వాటి పరిష్కారం కొరకు తీవ్రమైన కృషి చేయడం జరిగిందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ రమేష్‌బాబు, గోరంట్ల ఎంఆర్‌పిఎస్ మాజీ కన్వీనర్ బూదిలి లక్ష్మీపతి, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు వానవోలు నారాయణ, కెఎన్ బాబు, పూజారి ఓబుల్, కుమార్, ఈశ్వరప్ప, విజయ్‌కుమార్, రమణ, కొంగల మునీంద్ర, నరసింహప్ప, బిజెపి నరసింహులు, నరసింహమూర్తి, తిప్పయ్య, ఏజి ధనుంజయ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్- ప్రిన్సిపాల్ అమీనా బేగం

రామగిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

కుల రహితసమాజం కోసం పాటుపడిన మహనీయుడు స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా శనివారం రామగిరి మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

-కష్టాల్లోవున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

ఉరవకొండ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

కేశన్నకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన నక్కల కొమే్మ కేశన్నకు ముఖ్యమంత్రి సహాయనిధి. (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన 75,440 రూపాయల ఆర్థిక సాయం చెక్కును పంపిణీ చేశారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో చెక్కు అందించిన అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మెరుగైన చికిత్సకై ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందించి ఆదుకుంటోందన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారు కేశన్న మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాబాల మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు జె.లింగమూర్తి, ఎన్.మహేష్, కె.వన్నర్జున పాల్గొన్నారు.

పులమతిలో శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం

లేపాక్షి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండలంలోని పులమతి గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం మహిళలు ఉపవాస దీక్షతో జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. మహిళలు అందంగా అలంకరించిన జ్యోతులను గ్రామ పురవీధుల గుండా భక్తి శ్రద్ధలతో మోసుకు వచ్చి స్వామివారికి అర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం సాయంత్రం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా భక్తజన సందోహం మధ్యన వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచు అశ్వత్థనారాయణ, ప్రభాకర్, అశ్వర్థనారాయణ, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేద్దాం

లేపాక్షి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నేటి ఆధునిక సమాజంలో దివంగత మాజీ ఉప ప్రధాన మంత్రి, మాజీ కేంద్ర కార్మిక శాఖామంత్రి బాబు జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు దళిత సమాజం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచు ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బాబు జగ్జీవన్‌రామ్‌కే దక్కుతుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పులమతి నారాయణ, నరసింహులు, వివి రమణ, పెద్ద గంగప్ప, మారేష్, మద్దిపి అశ్వర్థ, తదితరులు పాల్గొన్నారు.

పి.సడ్లపల్లిలో పోలీసులు పల్లెనిద్ర

లేపాక్షి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ప్రజలతో సమస్యలు తెలుసుకుంటున్న సిఐ, ఎస్ఐలు

లేపాక్షి మండలం లోని పి.సడ్లపల్లి గ్రామంలో డిఎస్‌పి మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై ప్రజ

03ATP05_03ATP05.qxd 05-04-2025 PM 11:33 Page 1

డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కి భారత రత్న ప్రకటించాలి
- జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

భారత మాజీ ఉప ప్రధాని డా.బాబుజగ్జీవన్‌రామ్‌కి భారతరత్న అవార్డును ప్రకటించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారుశంకర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా ఎంఈఎఫ్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 50 ఏళ్లపాటు పార్లమెంట్ సభ్యులుగా, 30 ఏళ్లపాటు కేంద్ర మంత్రిగా దేశానికి సేవలు అందించిన మహానాయకుడు బాబు జగ్జీవన్‌రామ్‌కి భారతరత్న అవార్డు ప్రకటించి భారత ప్రభుత్వం తగిన గౌరవాన్ని కల్పించాలని కోరారు. బాబూజీ రక్షణ మంత్రిగా ఉంటూ పాకిస్థాన్ పై యుద్ధం చేసి దేశాన్ని గెలిపెంచారన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రైతులకు విత్తనాలు సరఫరా చేసి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. తద్వారా హరిత విప్లవాన్ని తీసుకొచ్చారని అన్నారు. కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా ఉంటూ గ్రామీణ తపాల వ్యవస్థను రూపొందించి ప్రజలకు సమాచారాన్ని అందించారని అన్నారు. కేంద్ర మంత్రిగా రైల్వే, కార్మిక, ఉపాధి తదితర అనేక శాఖలను సమర్థ వంత ంగా నిర్వహించి భారత దేశ పురోభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. అటువంటి మహా నాయకుడు భారతరత్న అవార్డు కు అర్హులు అన్నారు. ఈ కార్యక్రమంలో లీనినీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ.హను మంతరావు, జిల్లా గౌరవ సలహా దా రుడు సాకే పెద్దన్న, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెపి నగేష్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు, టి.లక్ష్మన్న, సి.నాగరాజు, అనంతపురం నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టప్ప, జి.రామాం జినేయు లు, నాగరాజు, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.పీ. ఎర్రిస్వామి, ప్రధాన కార్యదర్శి వై.చిరంజీవి, తాడిపత్రి నియోజకవర్గం అధ్యక్షుడు పసలూరు శ్రీహరి పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న ఎంఈఎఫ్ నేతలు

ఐఎన్‌టిఎస్‌ఓ రెండవ లెవెల్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

ఐఎన్‌టిఎస్‌ఓ రెండవ లెవెల్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి మోగించారు. శుక్రవారం వెలువడిన ఐఎన్‌టిఎస్‌ఓ రెండవ లెవెల్ ఫలితాలలో అనంతపురం జోన్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అత్యధికంగా గ్రాండ్ ప్రైజ్‌ల క్రింద 7 లాప్ టాప్‌లు కైవసం చేసుకుని రాష్ట్రస్థాయిలోనే అనంతపురం జిల్లాను అగ్రస్థాయిలో నిలిపారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం జోనుకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 28 మంది మొదటి ప్రైజ్‌లు, 43 మంది విద్యార్థులు రెండవ ప్రైజులు, 43 మంది విద్యార్థులు మూడవ ప్రైజ్‌ను, 39 మంది విద్యార్థులు నాలుగవ ప్రైజ్‌ను, 53 మంది విద్యార్థులు 5వ ప్రైజ్‌ను, 955 మంది విద్యార్థులు కాన్సోలేషన్ ప్రైజ్‌ను, 1815 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లను, ప్రైమరీ తరగతుల నుండి 110 మంది విద్యార్థులు స్పెషల్ ప్రైజ్‌ను, 165 మంది విద్యార్థు లు కాన్సోలేషన్ ప్రైస్‌ను, 382 మంది విద్యార్థులు గోల్డ్ మెడ ల్స్‌ను మొత్తంగా 3640 మంది విద్యార్థులు ఈ ఒలంపియాడ్ పరీక్షలలో విజయం సాధించి అనంతపురం జిల్లాలో రాష్ట్రస్థా యిలోనే అగ్రరామిగా నిలిపారని తెలియజేశారు. ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకంగా శుభాభి నందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, తబస్సుమ్, వెంకటేష్, రాధిక, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత, నారాయణస్వామి, నరేష్, మురళి, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్, డీన్లు రిషిబాల, ముత్యాలన్న, చంద్రమోహన్, సత్యనారాయణ, అప్పలనాయుడు, మహేష్, చం ద్రశేఖర్, సిరాజుద్దీన్, అప్ప లనాయుడు, చిన్న బాబు, విద్యా ర్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో పరీక్షలలో విజయభేరి మోగించిన విద్యార్థులు

అలుపెరగని ప్రజా సేవకుడు బాబు జగ్జీవన్ రామ్
- ఆయన దళిత జాతికే కాదు దేశానికి కూడా స్ఫూర్తి
- బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో టీడీపీ నాయకులు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

దేశ రాజకీయాల్లో అలుపెరగని ప్రజా సేవకుడు బాబు జగ్జీవన్‌రామ్ అని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ఆ మహనీయుని జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వ హించామన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అన్నారు. భారతీయ వ్యవసాయాన్ని ఆధునికీకరించడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు లభించడానికి జగ్జీవన్‌రామ్ చేసినకృషి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. 5దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన దళిత మేధావిఅని, అనేక కేంద్ర మంత్రి పదవులకు అలంకారాన్ని అద్దిన దార్శనీకులంటూ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, కార్పొరేటర్ బాలాం జనేయులు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసిం హులు, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మి నరసింహ, తెలుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు వెంకటప్ప, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్‌గౌడ్, ఆర్యవైశ్య నాయకుడు తాటి మధు, టిడిపి నాయకులు సిమెంట్ పోలన్న, నెట్టెం బాలకృష్ణ, హేమంత్, ఈడిగ నాగభూషణం, శ్రీనివాస్ గౌడ్, హరికిష్ణ, పవన్ కుమార్, గురు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

మన డివిజన్‌మన బాధ్యత కార్యక్రమం ప్రారంభం
- టీడీపీ నేత దాదు పరిశుభ్రతపై వినూత్న ప్రయత్నం - కార్యక్రమాన్ని ప్రారంభించిన టీడీపీ నేత గంగారామ్ - ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనలతో ప్రజలకు అవగాహన

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు 42వ డివిజన్ మైనార్టీ నాయకుడు దాదు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డివిజన్‌లో చెత్త, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు మన డివిజన్-మనబాధ్యత్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్ చేతుల మీదుగా ప్రచార ఆటోను ప్రారంభించారు. డివిజన్‌ను పరిశుభ్రతగా ఉంచడంతోపాటు ప్రజలకు చెత్తా చెదారం, డ్రైనేజీల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా గంగారామ్ అన్నారు. మైనార్టీ నాయకుడు దాదు మాట్లాడుతూ.. ప్రజల సహకారం ఉంటేనే ఎక్కడైనా పరిశుభ్రత సాధ్యమని అందుకే వారికి అవగాహన కల్పించేందుకు ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. చెత్త రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్స్‌లలో వేయాలని, ట్రాక్టర్లు వచ్చినప్పుడు అందజేయాలన్నారు. డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని అన్నారు. అన్ని అంశాలను ఆటోల ద్వారా ప్రచారం చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ రాయల్ మురళి, కార్పొరేటర్ జనబలం బాబా, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాశా కార్యనిర్వాహక కార్యదర్శి సైఫు ద్దీన్, డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పోతుల నరసింహులు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూష ణం, హేమ ంత్, మైనార్టీ నాయకులు ము స్తాక్, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ చౌదరి, నరేంద్ర చౌదరి, బోయపాటి బాలప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన డివిజన్-మన బాధ్యత కార్యక్రమం ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వైసీపీ జిల్లా అధ్యక్షులు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. వైసీపీ జిల్లా కార్యాలయాలలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు మల్లెమీద నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహిం చారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ,మేయర్ మహమ్మద్ వసీం లతో కలసి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయ కమన్నారు.ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయ మన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషి చేశారని అని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

మరణించిన,రిటైర్మెంట్ అయిన హమాలీ కార్మికులకు ఆర్థిక సహాయం

అనంతపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త

హమాలీలు గా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన దూదేకుల భాషా భార్య షమీమ్‌కు రూ.70,000లు తల్లి బావమ్మ కు రూ.30,000లు, అనారోగ్యతో మరణించిన తలారి ముత్యాలు భార్య తలారి జయలక్ష్మి కి రూ.1,00,000/,లు, అనారోగ్య కారణాల రిత్యా రిటైర్మెంట్ అయిన నారాయణ స్వామి కి రూ.80,000 లు అనంతపురము కొత్తూరు హమాలీ యూనియన్(ఏఐటియుసి) ద్వారా శనివారం జిల్లా కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ హమాలీ కార్మికులుగా పనిచేసి మరణించిన,రిటైర్మెంట్ అయిన కార్మికుల కుటుంబాలకు చేదోడుగా ఏఐటియుసి నిలుస్తుందన్నారు,హమాలీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయమని ఏఐటియుసి గా డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు, ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేనందువలన ఏఐటియుసి అనుబంధ యూనియన్ల నుండి కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు,ఏఐటియుసి నిత్యం కార్మికుల సమస్యలపై పోరాటం నిర్వహించడమే కాకుండా కార్మికుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ, నాయకులు బాబావలి,బాబు, భాషా,రామాంజనేయులు, రాము,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

అమాలి కూలీల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఘనంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి

అనంతపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త బ్యూరో

దివంగత నేత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం డా.బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా అనంతపురంలోని నివాసంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించ డంతోపాటు దేశానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత

ఉచిత కంటివైద్య శిబిరం

అనంతపురం వైద్యం ఏప్రిల్ 5 ప్రభాతవా ర్తబాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ శంకర్ నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల ఏడవ తేదీ నుండి 17వ తేదీ వరకు సింగనమల మండలం పెరవలి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అవసరమైన వారికి అందజేస్తామని అలాగే క్యాటరాక్ట్ శస్త్ర చికిత్స అవసరమైన వారికి చేస్తామని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిబిరంలోవైద్య పరీక్షల కోసం వచ్చే వారు తమ. పేరు నమోదు కొరకు 7702890984, 9484836077 నంబర్లలో సంప్రదించాలని తెలియజేశారు.

చంద్రబాబు ఎప్పుడు డిఫెన్స్ లో పడ్డా షర్మిల స్పందించి వైఎస్ జగన్ పై మాట్లాడుతుంది
- రాష్ట్రంలో టిడిపి గ్రాఫ్ పడిపోయింది - పాపిరెడ్డి పల్లెకు వైఎస్ జగన్ 8 న వస్తాడు
- వైసిపి రాయలసీమ ఇన్చార్జి సతీష్ రెడ్డి వెల్లడి

అనంతపురం, ఏప్రిల్ 5, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ఢిఫెన్స్ లో పడ్డా.. ఆయనకు ఎప్పుడు ఇబ్బంది కల్గినా.. షర్మిల వచ్చి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ గురించి మాట్లాడుతుంటారని వైసీపీ రాయలసీమ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే వేంపల్లి సతీష్ రెడ్డి వెల్లడించారు.. రాష్ట్రంలో టిడిపి గ్రాఫ్ పడిపోతూ వస్తుందని, ఎవరు ఏమి చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు... వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 8న శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లె కు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వైసిపి నేతలతో శనివారం అనంతపురంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటిలో జరిగిన ఈ సమావేశంలో వైయస్ జగన్ పర్యటన విజయవంతం గురించి సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ షర్మిల చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల చెబుతున్న ఆస్తులు పంపకాల విషయము దర్యాప్తు సంస్థల నియంత్రణ లో ఉన్నాయని.. ఆ ఆస్తులు ఇవ్వలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.. ఆస్తుల విషయము లో జగన్ మోహన్ రెడ్డి షర్మిల మధ్య కుదిరిన ఒప్పందం క్లియర్ గా ఉందని.. కానీ పచ్చ మీడియా ద్వారా కావాలనే జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని సతీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. చంద్రబాబు నాయుడు కు మేలు చేసేందుకే షర్మిల మాట్లాడుతున్నారని.. ఎవరెన్ని చేసిన టీడీపీ గ్రాఫ్ రోజురోజుకూ తగ్గుతోందన్నారు.. ఎంపీపీ ఎన్నికల్లో టిడిపి నేతలు ప్రజాస్వామ్యం కూనీ చేసే విధంగా వ్యవహరించాలని ఆయన దుయ్య పట్టారు.ఈనెల ఎనిమిదో తేదీన తమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు అని ఆయన తెలియజేశారు.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రామగిరి మండలం పాపిరెడ్డి పల్లెలో జరిగిన లింగమయ్య హత్య.. చివరి హత్య కావాలని.. అందుకే వైసిపి అధినేత జగన్ స్వయంగా ఈ హత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా రంగంలోకి దిగారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారు అత్యా రాజకీయాలకు పులిస్టాప్ పెట్టాల్సిన అవస రం ఎంతైనా ఉందన్నారు. వైసిపి నాయకులంతా ఐక్యంగా ఉంటామని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన వెల్లడించారు.మాకు కేసులు కొత్త కాదు, జైళ్లు, బెయిళ్లు కొత్త కాదని అన్నారు. టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేస్తున్న దౌర్జన్యాలు దోపిడీలను అడ్డుకునేందుకు ఎక్కడా వెనకాడబోమ్మన్నారు. 10 నెలలు భరించామని.. ఇక ఓర్చుకునే పరిస్థితి లేదన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా వైయస్ జగన్ పాపిరెడ్డిపల్లికి వస్తున్నారని.. ప్రజాస్వామ్యవాదులు, మిగిలిన పార్టీ నాయకులు, పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు... ఎస్పీ లు చెప్పినట్లు కాకుండా ఎమ్మెల్యేలు చెప్పినట్లు పోలీసులు వింటున్నారు అనంత వెంకట్రామిరెడ్డి ధ్వజం ..ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోలీసులు ఎస్పీలు చెప్పినట్టు కాకుండా ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు చెప్పినట్టుగా నడుచుకుంటున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యాని ంచారు.. ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో జిల్లాలో పోలీసులే స్వయంగా ఎంపీటీసీలను టీడీపీకి అప్పగించే ప్రయత్నించారన్నారు. టీడీపీ నేతల డైరెక్షన్లో పోలీసులు పనిచేస్తున్నా రన్నారు అని ఆయన ఆరోపించారు.ఎస్పీ ఆదేశాల కన్నా టీడీపీ ఎమ్మెల్యేల మాటకే సీఐలు, ఎస్సైలు ప్రాధాన్యత ఇస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకే ప్రజలకు, వైసీపీ కార్యకర్తలకు, మేమున్నామనే భరోసా ఇవ్వడానికే జగన్ వస్తున్నారని వెంకట్రామిరెడ్డి అన్నారు. మాజీమంత్రి శంకర్ నారాయణ మాట్లాడుతూ కురుబ లింగమయ్య హత్యకు కచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకోతప్పదని అన్నారు. కూటమి వచ్చినప్పటి నుంచి హత్యలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. కురుబ లింగమయ్య వైసీపీ వైపు ఉన్నాడని హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హత్యను రాష్ట్రం మొత్తం చూసిందని.. వైసీపీ శ్రేణులను భయపెట్టాలనే ఇలా చేస్తున్నారని శంకర్ నారాయణ మండిపడ్డారు. లింగమయ్య కుటుంబ సభ్యులను వైసీపీ అధినేత జగన్ పరామర్శిస్తారని.. ఈ హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా వైసీపీ చేస్తున్న పోరాటంలో అంతా కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు... ఈ సమావేశంలో వైసిపి జిల్లా నేతలు వై. విశ్వేశ్వర్ రెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డి తోపుదుర్తి ఆత్మ రామిరెడ్డి, వై శివరామిరెడ్డి, తలారి రంగయ్య, బోయ గిరిజమ్మ, పామిడి వీరాంజనేయులు, మహాలక్ష్మి శ్రీనివాస్, వసీం అహ్మద్, మీసాల రంగన్న, తోపుదుర్తి చందు, నదీమ్ అహ్మద్,తాడపత్రి రమేష్ రెడ్డి తదితర నాయకులు , కార్యకర్తలు ఎక్కువమంది పాల్గొన్నారు..

కూటమి వచ్చాకే రోడ్లకు మహర్దశ వచ్చింది
రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :ఐదేళ్ల వైసీపీ పాలనలో గుంతలు రోడ్లతో ప్రజలు నరకం చూసారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.అనంతపురంతగరకుంట రోడ్డులో ఉన్న ఆలమూరు నుంచి ఎంబి పల్లి వరకు నూతనంగా నిర్మించిన రోడ్డును ఆమె ప్రారంభించారు. 2కోట్ల 4లక్షలతో ఈఏపీ మరియు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ ప్రాజెక్టు నిధులతో 4కిలోమీటర్ల మేర బిటి, సీసీ రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డును శనివారం సాయంత్రం ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఊరేగింపుగా ఆమె గ్రామానికి వెళ్లారు. ప్రతి ఒక్కర్నీ పలుకరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గతంలో ఈ గ్రామానికి అనంతపురం నుంచి రావాలంటే గంట సమయం పట్టేదని... కానీ ఇప్పుడు పది నిమిషాల్లో చేరుకుంటున్నారని అన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ గ్రామానికి రోడ్డు మంజూరు అయిందని.. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో రోడ్డు పనులు ముందుకు సాగలేదన్నారు. గత వైసిపి పాలనలో రోడ్లు వేయకపోగా.. ఉన్న రోడ్లను ధ్వంసం చేశారన్నారు. పనులు చేయకుండా కాంట్రా క్టర్లను అడ్డుకున్నారన్నారు. కూటమి వచ్చాకే రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఏ గ్రామంలో కూడా రోడ్డు సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పామురాయి రఘు, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, అధికారులు, మండల స్థానిక నాయకులు కార్యకర్తలు, స్థానిక మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు.

ఆదర్శప్రాయుడు డా.బాబు జగ్జీవన్ రామ్
- ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు డా.బాబు జగ్జీవన్‌రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్‌లో ఉన్న డిపిఆర్సి సమావేశ మందిరంలో స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి మహోత్సవములను న

04ATP05_04ATP05.qxd 05-04-2025 PM 11:20 Page 1

మాజీ ముఖ్యమంత్రి జగన్ పై మంత్రి సవిత ఫైర్

తొలుత వారి అమ్మను,చెల్లీని పరామర్శించాలి

సోమందేపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చెరువు సమీపంలో హంద్రీనీవా కాలువ మరమ్మతు పనులనురాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మ శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం కాలువ తెగిపోగా కాలువ మరమ్మత్తు పనులు ఆగు మేఘాల మీద మంత్రి సవిత చేయించారు. రైతులు ఇబ్బందులు గురికాకుండా, వారి పంటలకు నీరు అందే లా చూడాలని నీటి పారుదల శాఖా అధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం మీడియాతో మంత్రి సవిత మాట్లాడుతు రాష్రంలో గత ఐదేళ్ల వైసిపి హయం లోనే ఫ్యాక్షన్ రాజ్యం జరిగిందన్నారు.తన అక్కను ఇబ్బంది పెడుతుంటే అడ్డుకున్న ఓ చిన్నారిని పెట్రోల్ పోసి చంపిన ఘనత మీది కాదా,డాక్టర్ సుధాకర్ ని పిచ్చోడిని చేసింది మీరు కాదా,చంద్రయ్యను ఎ విధంగా చంపారో మీకు తెలీయ దా,కారు డ్రయివరుని చంపి డోర్ డిలివరి చేసింది మీరు కాదా,మహిళల పై మాన భంగాలు,హత్యలు చేసింది మీరు కాదా అంటు వైసిపి మీద నిప్పులు చెరిగారు.జగన్ అనంత జిల్లాకుపరామర్శ పేరుతో రావడం ఒక నాటకం అన్నారు.జగన్‌కు చిత్త శుద్ధి ఉంటే ముందు తన తల్లిని,సోదరి షర్మిలను పరామర్శించాలని,వైసిపి హయంలో హత్యలకు గురి అయిన వారి కుటుంబాలను పరామర్శించాలని,తమ మాన ప్రాణాలు కోల్పోయిన మహిళల కుటుంబాలను ఓదార్చాలని, తన సొంతబా బాయి హత్యకు కారణమైన వారు ఎవరో తెలుసు కోవాలన్నారు.,రాష్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రామ రాజ్యం వచ్చిందన్నారు.జగనాసురుడి కథ ముగిసిందని జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన,ఎన్ని నాట కాలు ఆడిన వైసిపి పని ఐపోయిందని,ప్రజలు జగన్ చీటిని చించే సారన్నారు మంత్రి సవిత. కార్యక్రమంలో హిందూపురం తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, చాకర్లపల్లి కురువ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సవిత

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

తాడిపత్రి, ఏప్రిల్ 5, ప్రభాతవార్తః

దేశంలోని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసి, మొదటి దళిత రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొంది, భారత ఉప ప్రధాని స్థాయికి చేరుకున్న బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పలువురు దళిత సంఘాల నాయకులు శనివారం ఓ వేడుకలా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. తాడిపత్రిలో బాబూ జగజ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దళిత నాయకులంతా కలిసి భారతదేశానికి ఆయన చేసిన సేవ లను కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్ఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు వైకే విశ్వనాథ్, చక్రధారి ఇండస్ట్రీస్ కంబగిరి రాముడు, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగరాజు, విశ్రాంత ఉద్యోగులు కుళ్లాయప్ప, మునయ్య, కొండశివయ్య, శ్రీరాములు, కౌన్సిలర్ కొత్తప ల్లి మల్లికార్జున, తాడిపత్రి నియోజకవర్గ కో ఇన్‌ఛార్జి ఎంపీ పుల్లయ్య, పట్టణా ధ్యక్షులు రాజారత్నం, శివుడు, శంకర్‌లతో పాటు పలువురు భాజపా నాయకులు పాల్గొన్నారు. యాడికిలోని చెన్నకేశవస్వామి ఆలయం ముంగిట బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మార్పీయస్ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఒకరికొ కరు మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగు ణంగా పనిచేస్తామని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నరసింహులు, సూర్యుడు, కుళ్లాయప్ప, ఆదినారా యణ, చిన్నరాముడు, నాగరాజు, రామాంజి, రాజు ,శేఖర్, నారాయణ స్వామి తదితరులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తాడిపత్రిలో బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న దళిత సంఘాలు

యాడికిలో మాజీ ఉప ప్రధానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బాబుజగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిస్తాం

- జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను పట్టణంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. బాబుజగ్జీ వన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీ యమన్నారు. దళితుల అభ్యు న్నతికి బాబు జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్‌బాబు, ఎమ్మార్పిఎస్ నాయకులు జయరామ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మార్పిఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో.. బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం పట్టణంలో ఎఈఎఫ్, ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని వచ్చే జయంతి కార్యక్రమంలోగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ప్రకటించడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ యావత్ మాదిగ జాతి కందికుంటకు రుణపడిఉం టామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్, పలక ఆంజినేయులు, జయరామ్, శ్రీనివాసులు, ఆదినారాయణ, విశ్వనాథ్, మారుతి, లక్ష్మన్న, కిష్టప్ప, పుల్లన్న, మహేష్‌లు పాల్గొన్నారు.

శాంతినికేతన్ పాఠశాలలో.. పట్టణంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాబుజగ్జీవన్‌రామ్ 118 జయంతి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ మోమిన్ సలీమ్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మోమిన్ సలీమ్‌బాషా బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో సుదీర్ఘకాలం భారత పార్లమెంట్‌లో అనేక ఉన్నత పదవులను అధిరోహించి దేశానికి ఎనలేని సేవలు అందించిన మహనేత బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

ఎంఈఎఫ్, ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

శాంతినికేతన్ పాఠశాలలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పాఠశాల సిబ్బంది

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించండి - జిల్లా కలెక్టర్

పుట్టపర్తి(కలెక్టరేట్) , ఏప్రిల్ 5, ప్రభాతవార్త

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాల్సిన ఆవశ్యకత ఉందని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. పుట్టపర్తి మండలంలోని ఎనుములపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలు ర సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమ వసతి గృహాన్ని అంతా కలి యదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్ర తను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్య త ను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యా ర్థులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పా హారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు. నాణ్యతగా మరమత్తు పనులు పూర్తిచే యాలని అధికారులను ఆదేశించారు. మురుగునీరు పోయి ఉండే విధంగా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశిం చారు. ఈ వసతి గృహానికి 5 రోజుల్లోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, శివరంగప్రసాద్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలాజీ, సంక్షేమ వసతి గృహ అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్

హాస్టల్ పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

దేశ ప్రగతికి బాబు జగ్జీవన్ రామ్ కృషి చిరస్మరణీయం

అభివృద్ధికి విద్య దిక్సూచిగా పనిచేస్తుంది జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

గొప్ప నాయకులను నేటి తరం యువత స్మరించుకోవాలి జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి (కల్చరల్), ఏప్రిల్ 5, ప్రభాతవార్త

కార్మిక, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక, ఆధునిక సంస్కరణలు తెచ్చారు దేశ ప్రగతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోస్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవనరామ్ 118 జయంతి సందర్భంగా పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు జయంతి ఉత్సవాలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

తొలుత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం, జిల్లా కలెక్టర్, అధికారులు, వివిధ సంఘాల నేతలతో కలసి డా.బా బూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ వి రత్న, సర్పంచ్ పంచరత్నమ్మ, ఆర్డీవో సువర్ణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బి గంగాధర్, వివి ధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవనరామ్ సుదీ ర్ఘ కాలం కేంద్ర మంత్రివర్గంలో వివిధ శాఖల్లో పని చేయడం ఆయన దక్షతకు నిదర్శనం తెలిపారు. సమాజంలో అభివృద్ధి చెందాలంటే విద్య దిక్సూచిగా పనిచేస్తుంది తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ప్రభుత్వం కల్పించే ప్రోత్సాహాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. పి ఎం సూర్య ఘర్ పథకం అమలులోవ్యక్తిగతంగా సోలార్ రూఫ్ టాప్ సెటప్ ప్రోగ్రామ్ ఎస్సీ, ఎస్టీ ప్రజల కోసం, గ్రామాల్లో 3 నుం డి 5 ఎకరాల భూమిని, మండల స్థాయి 5 నుండి 10 ఎకరాల భూమిని, గుర్తించడానికి చర్యలు చేపట్టడం జరిగిందని తెలి పారు. ఇటీవల అసంపూర్తిగా ఉన్న ఎస్సీ, ఎస్టీ గృహాలు రాష్ట్ర ప్రభు త్వం అద నంగా 50 వేల రూపా యలు నిర్మాణాల పనుల కోసం మంజూరు చేయడం జరిగి ందన్నా రు. జిల్లాలో సాం ఘిక సంక్షే మ హాస్టల్ మరమ్మ త్తుల కోసం ప్రభు త్వం 5.61 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అనం తరం ఎస్పీ మాట్లాడుతూ గొప్ప సంఘసంస్కర్తలు, వారు చేసిన సేవ లు ఎదుగు దల గొప్ప వ్యక్తుల గురించి స్మరించుకోవాలని తెలిపారు భారత స్వా తంత్ర రెండు విభాగాలుగా విభజించవచ్చునని తెలిపారు. 18851905,19051947 స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవనరామ్ హతవాది యుగం చెందినవారు, కేంద్ర మంత్రివర్గంలో ఆయన చేసిన సేవలు ఏనలేనివని పేర్కొన్నారు. కార్మి కుల కు, అణగారిన వర్గాలకు, రైతులకు అనేక సంస్క రణలు చేపట్టిన మ హా నీయుడని తెలిపారు. అనంతరం జిల్లాకు చెందిన పలు వురు దళిత సం ఘాల నేతలు.. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మహిళా యశోద, సామ కోటి ఆదినా రాయణ, పైడిపల్లి నరసింహులు, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్న ఎస్పీ, అధికారులు

అభివృద్ధి, సంక్షేమమే సీఎం లక్ష్యం

రోడ్లను ప్రారంభించిన మంత్రి సవితమ్మ

హిందూపురం టౌన్ ఏప్రిల్ 05 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ అన్నారు శనివారం పెనుగొండ నియోజకవర్గ పరిధిలోని పరిగి మండలం మూడిండ్లపల్లిఎన్ ముద్దిరెడ్డిపల్లి, ఒక కోటి రూపాయల ఎన్ఆం ఈజీఎస్ నిధులతో పూర్తి అయిన తార రోడ్డును మంత్రి సవితమ్మ ప్రారంభించారు. అదేవిధంగా తిరుమల దేవరపల్లివిట్టపల్లి మధ్య కోటి రూపాయల నిధులతో ప్రారంభం కానున్న పనులకు భూమి పూజ నిర్వహించారు. ఊటు కూరు అక్కంపల్లి మధ్య కోటి రూపాయల నిధులతో ప్రారంభం కానున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఊటుకూరు గ్రామంలో భూమి పూజ చేసి మంత్రి పనులను ప్రారంభించారు. అనంతరం మంత్రి సవితమ్మ మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాజకీయ హత్యలు జరిగాయని జగన్మోహన్ రెడ్డి ముందు వారిని పరామర్శించి మళ్లీ రాప్తాడు రావాలని అన్నారు వైసిపి పాలనతో రాష్ట్ర ప్రజలు విసుకు చెందిపోయారని మొన్న జరిగిన ఎన్నికలలో వైసిపికి 11 సీట్లు మాత్రమే వచ్చాయని ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకుల తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో అవి కూడా రావని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధితోపాటు అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతుం దని ఆ దిశగా చంద్రబాబు నాయుడు విజన్‌తో ముందుకు వెళుతున్నారని అన్నారు వైసిపి హయాంలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని టిడిపి అధికారంలోకి వచ్చాక అమరావతిలో రాష్ట్ర రాజధాని నిర్మాణ పనులు వేగవంతంగా జరుగు తున్నాయని, అదే విధంగా పోలవరం తదితర అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సామాన్యులకు మంచి చేయాలనేదే తమ తపన అని అన్నారు. పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని అందులో భాగంగానే నేడు రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ శంకు స్థాపనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మా రుతి, టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, తహసిల్దార్ హసీనా సుల్తానా, అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి సవితమ్మ

భూమి పూజ చేస్తున్న మంత్రి

రాప్తాడులో పరిటాల రాజ్యాంగం

లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు

హిందూపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామం వైసీపీకి చెందిన కురువ లింగమయ్య ఇటీవల దారుణ హత్యకు గురి కావడాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఎ.శివకుమార్ తీవ్రంగా ఖండించారు. హిందూపురం వైసీపీ సీనియర్ నేత శివకుమార్, పార్టీ ము న్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఆసిఫ్ తదితరులతో కలిసి శనివారం మృతుని స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ముమ్మాటికి రాజకీయ హత్యేనని, పరిటాల కుటుంబం తన రాజకీయ ప్రత్యర్థి అయిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుంబాన్ని నిలువ రించేందుకు సామాన్య వైఎస్ఆర్సిపి కార్యకర్త అయిన, ఒక బీసీ వర్గానికి చెందిన కురువ లింగమయ్యను హత్య చేయడం జరిగిందని ఆరోపించారు. అదే విధంగా రాష్ట్రంలో ఒకపక్క నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాం గాన్ని అమలు పరుస్తూ ఉంటే రాప్తాడు నియోజకవర్గంలో మాత్రం రెడ్బుక్ రాజ్యాంగంతో పాటు పరిటాల రాజ్యాంగం కూడా అమలు పరుస్తూ వున్నారని అన్నారు. రాష్ట్రంలోనే కురువ కులస్తులు అత్యధికంగా ఉన్నటువంటి రాప్తాడు నియోజకవర్గంలో ఇటువంటి దాడులు పునరావృతం అయితే వచ్చే ఎన్నికల్లో కురువ కులస్తులందరూ టీడీపీని తుంగలో తొక్కే పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరించారు. అంతే కాకుండా ఉమ్మడి అనం తపురం జిల్లాకు చెందిన మం త్రి సవితమ్మ, ఎంపీ పార్థసారథి కురువ కులానికి సంబంధించిన వారు అయినా కూడా కురువ లింగమయ్య కుటుంబాన్ని కనీసం పరామ ర్శించ డానికి కూడా వారికి మనసు రాలేదని శివ విమర్శించారు. అదేవి ధంగా కురువ లింగమ య్య కుటుంబానికి వైయస్సార్ సిపి పార్టీ అండగా ఉంటు ందని రాబోయే మూడు రోజుల్లో మాజీ సీఎం, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కురువ లింగమయ్య కుటు ంబా న్ని పరామర్శిస్తారని, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం తో పాటు పార్టీ అండగా ఉంటు ందని తెలియజేశారు.

మృతుని కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎన్‌ప శివ

శ్రీరామనవమి వేడుకలకు తరలిరండి : వైసీ చంద్రశేఖర్

ముస్తాబైన సూగూరు ఆలయం

హిందూపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రసిద్ధి చెందిన హిందూపురం సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఎమ్మె ల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరుగుతున్న వేడుకలకు హిందూపురం ప్రజలు, సమస్త హిందూ బంధువులు తరలివచ్చి శ్రీ సీతారా ముల వారి కృపకు పాత్రులు కావాలని శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ సేవ ట్రస్ట్ అధ్యక్షులు, సుగూరు ఆలయ పాలకమండలి చైర్మన్ గా త్వరలో కానున్న వైసీ చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. ఉదయం కళ్యాణోత్సవం, రథోత్సవం, ఉట్ల పరుష మొదలగు కార్యక్రమాల తరువాత సాయంకాలం ఆలయ మైదానంలో లంక దహనం కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కాగా సూగురు ఆలయం విద్యుత్ దీపా అలంకరణలో ప్రత్యేకంగా ముస్తాబయింది. ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలి వస్తారు అన్న అంచనాతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు సాయంకాలం ఆలయ ప్రాంగణంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం ట్రస్ట్ చైర్మన్ వైసీ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ రాయల్ గోపాల్, టూ టౌన్ సీఐ కరీం బారికెట్లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.

. వైసి చంద్రశేఖర్

విద్యుత్ దీపాలంకరణలో సుగురు ఆలయం

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం - జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ. కొనియాడారు.బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకుని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం దేశానికి చేసిన సేవలు ఎనలేనివని, చిరస్మరనీయమన్నారు., డా బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందిస్తే, దానికి చట్టం రూపంలో అమలుపరచడానికి జగ్జీవన్ రామ్ కృషి మరువలేనిదన్నారు. అలాంటి మహనీయుల అడుగుజాడల్లో వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు సాగాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి తోపాటు కార్యాలయ ఏఓ లు,సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

కాశీకి పాదయాత్ర చేస్తున్న భక్తులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సాయం

- రామేశ్వరం నుంచి కాశీకి తమిళనాడు, కేరళ భక్తుల పాదయాత్ర - జిల్లాలోకి ప్రవేశించిన భక్తుల పాదయాత్ర

- 10రోజుల పాటు అన్నదానం, వసతి ఏర్పాటు చేసిన దగ్గుపాటి

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

రామేశ్వరం నుంచి కాశీకి పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సాయం అందించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన 50మంది భక్తులు రామేశ్వరం నుంచి కాశీకి కాలినడకన బయలుదేరారు. ఈ యాత్ర జిల్లాలోకి ప్రవేశించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వీరికి సాయం అందించేందుకు ముందుకొచ్చారు. జిల్లాలో 10రోజుల పాటు వీరి పాదయాత్ర ఉంటుంది. ఈ 10రోజులు భక్తులకు అన్నదానం, వసతి కల్పిస్తున్నారు. టిడిపి నాయకులు సింగమనేని రామాంజనేయులు, బోయపాటి రామచంద్రలు ఈ ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. ఇంకా వారికి ఏ అవసరం ఉన్నా అందించేందుకు ముందుంటానని చెప్పారు. తాను చేస్తున్నది సాయం కాదని.. అది భగవంతుని సేవ అని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ సుదీర్ఘ ఆధ్యాత్మిక పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు..

అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

జగన్ వైకుంఠం చూపిస్తే బాబు కైలాసం చూపిస్తున్నారు

- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత ఎన్.తులసిరెడ్డి

కదిరి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కైలాసం చూపిస్తున్నారని, మాజీ రాజ్య సభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా, టిడిపి కూటమి దొందు దొందే అని రాష్ట్రానికి రాహు, కేతువులుగా దాపురించాయని ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుంచి నిప్పుల పొయ్యిలో పడినట్టైందన్నారు. వైకాపా హయాంలో రాష్ట్రాన్ని అప్పుల అరాచక, ఆటవిక, మధ్య, గంజాయి ఆంధ్రప్ర దేశ్‌గా మారిస్తే కూటమి ప్రభుత్వం అంతకంటే రెట్టింపుగా తయారైం దన్నారు. మండలానికి నాలుగు మద్యం షాపులు, 40 బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారుచేసి, పాఠశాలలో డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయన్నారు. వైకాపా ప్రభుత్వం కంటే ఎక్కువమొత్తంలో అప్పులు చేసోత ందని, ప్రజలపై రూ.15,485 కోట్ల అదనపు భారం, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మోపిందన్నారు. నిరు ద్యోగ భృతి, తల్లికి వందనం, అన్నదాత సుఖీ భవ, ఆడబి